ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల జిల్లా వార్తలు
3
బుధవారం 18 సెప్టెంబరు 2024



వీరుల త్యాగం చిరస్మరణీయం


కలెక్టరేట్‌లో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్



సమావేశంలో మాట్లాడుతున్న వేణుగోపాల్

• నాటి పోరాటాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం సాధ్యం • జెండా ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 17: రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం పోరాడిన వీరుల త్యాగం చిరస్మరణీయమని, నాటి పోరాటాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని, వీరయోధుల ను స్మరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రజల మన్నన పొందిందన్నారు. జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచే సెప్టెంబరు 17ను ప్రజల సార్వభౌమత్వం గుండెల్లో నింపుకుని ప్రజల సర్వతోము ఖాభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అర్హులైన రైతులకు రుణమాఫీ, మహాలక్ష్మీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి, రుణమాఫీలో ఎన్నడూ జరగని విధంగా అన్నివర్గాల ప్రజలను ఆదుకున్నామన్నారు. జిల్లా అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, గడ్డం వినోద్, కనీస వేతనాల కార్పొరేషన్ చైర్మన్ జనక్‌ప్రసాద్, అదనపు కలెక్టర్ మోతిలాల్, డీసీపీ భాస్కర్, డీఎఫ్‌వో శివ్‌ఆశిష్ సింగ్, అధికారులు దుర్గా ప్రసాద్, గణపతి, రవీందర్‌రెడ్డి, ఏసీపీ ప్రకాష్, సీఐలు అశోక్, సుధాకర్, బన్సీలాల్ పాల్గొన్నారు.

జడ్పీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కలెక్టర్ కుమార్ దీపక్ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీసీఈవో గణపతి, అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు నివాసంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు సురేఖ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నస్పూర్: నస్పూర్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గెల్లు రజితమల్లేష్, కమిషనర్ చిట్యాల సతీష్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: ప్రజల కోసమే ప్రభుత్వం ప్రజా పాలన ప్రవేశపెట్టిందని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడమే కార్యక్రమ ఉద్దేశ మని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. పాలనలో ప్రతీ అధికారి జవాబుదారీగా పనిచేస్తారన్నారు. కాంగ్రెస్ కార్యాలయం వద్ద ప్రజాపాలన వేడుకలను నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉపేందర్, నాయకులు సుదర్శన్‌లు జెండా ఆవిష్కరించారు. నెర్వెట్ల శ్రీనివాస్, గడ్డం రజిని, ఆసిఫ్, తిరుమల్ రెడ్డి, ఐలయ్య, సంతోష్, రమేష్, ఇసాక్, పాల్గొన్నారు.

జైపూర్: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలను నిర్వహించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో సత్యనారాయణగౌడ్, తహసీల్దార్ వనజారెడ్డి, ఏవో మార్క్‌గ్లడ్‌స్టన్, పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

వేమనపల్లి: మండలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కాసిపేట: మండలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి మడావి గంగారం, తహసీల్దార్ భోజన, కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో సత్య నారాయణసింగ్, ఎంపీవో షేక్ సఫ్దర్‌అలీ, లక్ష్మీనారాయణ, తిరుపతి, శ్రీదేవి పాల్గొన్నారు.

దండేపల్లి: మండలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. తహసీల్దార్ సంధ్యరాణి, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి రవీందర్‌రెడ్డి, కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగుర వేశారు.

చెన్నూరు: మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ అర్చనరాంలాల్‌గిల్డా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జెండాను ఆవిష్కరించారు. అలాగే బీజేపీ, సీపీఐ పార్టీ కార్యాలయంలో పార్టీల నాయకులు జెండా ఆవిష్కరించగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

గర్మిళ్ల: మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, కమిషనర్ మారుతి ప్రసాద్‌లు విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిచేత స్వచ్ఛతాహి ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ మేనేజర్ విజయ్, రెవెన్యూ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాండూర్: మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాలను నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్‌పాల్గొన్నారు.

భీమిని: మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా పాలన వేడుకలను నిర్వహించారు. ఎంపీడీవో గంగా మోహన్, తహసీల్దార్ బికర్ణ దాస్, ఏపీఓ భాస్కర్ రావు, ఈసీ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

భీమారం: మండలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. తహసీల్దార్ సదానందం, ఎంపీవో సతీష్ రెడ్డి, బస్టాండ్‌లో కాంగ్రెస్ నాయకులు చేకుర్తి సత్యనారాయణరెడ్డి, పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విక్రమ్, గ్రామాల్లో కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు.

రామకృష్ణాపూర్: కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ కార్యదర్శి పిన్నింటి రఘునాథ రెడ్డిలు జెండా ఆవిష్కరించారు. సుధాకర్, పలిగిరి కనకరాజు, పుల్లూరి కళ్యాణ్, కృష్ణ, బైరి మల్లేష్ పాల్గొన్నారు.

హాజీపూర్: మండలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాలను ఎగురవేశారు. గుడిపేట 13వ బెటాలియన్‌లో బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అసిస్టెంట్ కమాండెంట్ నాగేశ్వర్ రావు, మెడికల్ ఆఫీసర్ సంతోష్‌సింగ్ పాల్గొన్నారు.

జన్నారం: మండలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. తహసీల్దార్ రాజమనోహర్, ఎంపీడీవో శశికళలు జెండాను ఎగురవేశారు.

డీసీపీ కార్యాలయంలో

మంచిర్యాల, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన వేడుకల్లో భాగంగా డీసీపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని డీసీపీ భాస్కర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాలతో నే హైదారాబాద్ నిజాం సంస్థానం ఇండియన్ యూనియన్ గవర్నమెంట్‌లో విలీనమైందన్నారు. ఏసీపీ ప్రకాష్, పట్టణ ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్, పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో కాంగ్రెస్ ప్రభుత్వం

బెల్లంపల్లి: ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే వినోద్ అన్నారు. పార్టీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో సమస్యలను పరిష్కరించకుండా స్వలాభం కోసం పని చేశారన్నారు. పార్టీ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాల వేసి జెండా ఆవిష్కరణ చేశారు. మొండయ్య, చైర్‌పర్సన్ శ్వేత, సూరిబాబు, ప్రభాకర్, పాల్గొన్నారు.


హాజీపూర్ మండలం గుడిపేట బెటాలియన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కమాండెంట్ వెంకటరాములు


గాంధీ విగ్రహానికి పూల మాల వేస్తున్న ఎమ్మెల్యే వినోద్


చెన్నూరులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి


ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 17: ప్రభుత్వం ఈ నెల 17 నుంచి 25వ తేదీ వరకు తలపెట్టిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం, స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహిస్తామన్నారు. అనంతరం అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.

నస్పూర్: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మానవహారం నిర్వహించి స్వచ్ఛతా ప్రతిజ్ఞను చేశారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం 15వ వార్డులో తడి చెత్త-పొడి చెత్తపై స్థానికులకు అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, వైస్‌చైర్‌పర్సన్ గెల్లు రజితమల్లేష్, కమిషనర్ చిట్యాల సతీష్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ప్రశాంత్, వార్డు ఆఫీసర్స్ మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: పరిసరాల పరిశుభ్రత కోసమే స్వచ్ఛత హీ సేవ అని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రధాన సెంటర్‌లో ప్రతిజ్ఞ నిర్వహించారు. వార్డులు, ప్రధాన కూడళ్లలో చెత్త లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపడతామన్నారు. పట్టణం మనదనే భావనతో ప్రతీ ఒక్కరు బాధ్యతగా వ్యవహరిస్తే అపరిశుభ్రత ఉండదని తెలిపారు. డ్వాక్రా గ్రూపు మహిళలు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ సిబ్బందితో పాటు కాంగ్రెస్ పార్టీ పీఏసీఎస్ చైర్మన్ ఎస్ ప్రభాకర్ రావు, సొత్కు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.


నస్పూర్‌లో విద్యార్థులు, అధికారుల మానవహారం


మంచిర్యాల విశ్వనాథ ఆలయంలో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు పూజలు


దండేపల్లి మండలం కొర్విచెల్మలో గణనాథుడి శోభయాత్ర

బై బై గణేషా..

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 17: జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడు నిమజ్జనానికి మంగళవారం తరలివెళ్లాడు. ఉత్సవాల్లో యువత, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గణనాథులను శోభాయాత్రగా కాలనీల గుండా మంచిర్యాల గోదావరికి తరలించి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. దారులన్నీ జన సంద్రంగా మారాయి.



గర్మిళ్ల: మంచిర్యాల పట్టణంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన గణపతి నిమజ్జన శోభాయాత్రను ముఖరాం చౌరస్తాలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగే ఏ కార్యక్రమానికైనా సహకారం అందిస్తానని తెలిపారు. సమితి అధ్యక్షుడు దీపేష్ రేన్వా, సభ్యులు పాల్గొన్నారు. గణపతి నిమజ్జనంలో కన్యకసేవా సమితి ఆధ్వర్యంలో మహా ప్రసాదాన్ని అందజేశారు. హిందూ ఉత్సవ సమితి నిర్వహించిన శోభాయాత్ర వేడుకల్లో కలెక్టర్ కుమార్‌దీపక్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఉత్సవ సమితి నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్నారు.

లడ్డూ వేలం: రెడ్డి కాలనీలోని శ్రీసాయి గణేష్ మండలి వద్ద మంగళవారం వినాయక లడ్డూ వేలం పాట నిర్వహించారు. రూ. 50,116 అంగరాకలి విశాలి అనిల్ రావులు దక్కించుకున్నారు. పాత మంచిర్యాలలో యువజన గణేష్ మండలి వద్ద నిర్వహించిన లడ్డు వేలం పాటలో పెంట శ్రీనివాస్ రూ. 25,516కు దక్కించుకున్నారు.

నస్పూర్: పట్టణం లోని హౌసింగ్ బోర్డు కాలనీ, వినాయక బస్తీ, ఇందిరమ్మ కాలనీల్లో వినాయక నిమజ్జనం చేశారు. చల్లంగా చూడ మని మళ్లీ ఏడాదికి నీ పూ జలు చేస్తామని భక్తులు కోరుకున్నారు. ఆయా కాలనీల్లో భాజా భజంత్రీలు, కోలాటాలు, నృత్యాలు చేస్తూ కుంకుమ చల్లుకుంటూ శోభాయాత్రను నిర్వహించారు. కాలనీల్లో ఊరేగించిన అనంతరం రాత్రి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఎస్సై సుగుణాకర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

భీమిని: మండల కేంద్రంలో వినాయక శోభాయాత్రను నిర్వహించారు. బీసీ కాలనీలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణనాథులను శోభాయాత్ర నిర్వహించి వాగులో నిమజ్జనం చేశారు.

దండేపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో గణనాథులను శోభాయాత్రగా తీసుకెళ్లి గూడెం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. మండపాల వద్ద పూజల అనంతరం లడ్డు వేలం చేశారు. మహిళలు కోలాటల నృత్యాలు చేస్తూ ఊరేగించారు. గూడెం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఏసీపీ ప్రకాష్, సీఐ నరేందర్, ఎస్సై ఉదయ్‌కిరణ్‌లు పర్యవేక్షించారు.

లక్కీడ్రా విజేతలకు బహుమతుల ప్రదానం

హాజీపూర్: నంనూర్ పునరావాస కాలనీ శ్రీలక్ష్మీ గణేష్ మండలి వద్ద లక్కీడ్రా తీశారు. ఎస్ఐ గోపతి సురేష్, కార్యదర్శి సంధ్యలు హాజరై విజేతలకు బహుమతులు అందించారు. మొదటి బహుమతి సైకిల్‌ను మేరుగు సమీక్ష, ద్వితీయ ప్రెషర్ కుక్కర్ హాట్‌బాక్స్‌ను ఉడే రాజ్‌కుమార్, తృతీయ టీప్లాస్క్ కప్పులను సాయికుమార్‌లు గెలుచుకున్నారు.


కలెక్టర్‌ను సన్మానిస్తున్న హిందూ ఉత్సవ సమితి సభ్యులు


గూడెం గోదావరి నది వద్ద నిమజ్జనాల తీరును పర్యవేక్షిస్తున్న ఏసీపీ, సీఐ, ఎస్సై


నస్పూర్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీలో గణేష్ నిమజ్జన ఊరేగింపు

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


నెన్నెలలో లబ్ధిదారులకు ఎల్‌పీజీ సబ్సిడీ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

నెన్నెల, సెప్టెంబరు 17: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మహాలక్ష్మి పథకం ఎల్‌పీజీ సబ్సిడీ పత్రాల పంపిణీలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వారికి రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామన్నారు. సిలిండర్ తీసుకున్న నాలుగు రోజుల్లో రాయితీ డబ్బులు జమ కాకుంటే సమాచారం ఇవ్వాలని సూచించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేశామని, త్వరలోనే అర్హులైన వారందరికి రేషన్ కార్డులు అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం మదర్ ప్రతిభ స్వచ్ఛంద సంస్థలో ఉచిత కుట్టు శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. తహసీల్దార్ సబ్బ రమేష్, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గట్టు మల్లేష్ నాయకులు బొమ్మెన హరీష్‌గౌడ్, మాజీ ఎంపీపీ తారాచంద్, మాజీ సర్పంచ్ సుజాతశ్రీనివాస్, చెన్నోజు శంకరయ్య, పాల్గొన్నారు. కుశ్నపల్లి కాంగ్రెస్ నాయకుడు బెల్లంపల్లి మహేశ్వర్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బెల్లంపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మహాలక్ష్మి పథకం కింద మంజూరైన గ్యాస్ సబ్సిడీ పత్రాలను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వం ప్రతీ సంక్షేమ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ జక్కులశ్వేత, కమిషనర్ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక


సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో కిషన్

చెన్నూరు, సెప్టెంబరు 17: ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను మంగళవారం నిర్వహించారు. 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు రూ. 6.49 కోట్లతో జరిగిన వివిధ పనులపై బృందాలు తనిఖీలు నిర్వహించారు. డీఆర్‌డీవో కిషన్ పలు అంశాలపై మాట్లాడారు. సభ్యులు తనిఖీ నివేదికలను అధికారులకు చదివి వినిపించారు. పంచాయతీ కార్యదర్శులు, టీఏలు సక్రమంగా విధులు నిర్వహించడం లేదన్నారు. పలు గ్రామాల్లో అన్ని రిజిష్టర్‌లను మెయింటన్ చేయడం లేదని తెలిపారు. అనంతరం డీఆర్‌డీవో కిషన్ మాట్లాడుతూ తనిఖీల్లో నిర్లక్ష్యం చేసిన కార్యదర్శులకు జరిమానాలు విధించినట్లు తెలిపారు. రికార్డుల పరంగా రూ.51,131 పెనాల్టీ రీకవరీకి ఆదేశించారు. ఎంపీడీవో మోహన్, ఎంపీవో అజ్మత్‌అలీ, ఏపీవో గంగాభవాణీ తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు నిలిపివేయాలని విద్యార్థుల ధర్నా


పాఠశాల ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

మందమర్రి టౌన్/రూరల్, సెప్టెంబరు 17: ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల బదిలీలు రద్దు చేయాలని విద్యార్థులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు ఆదర్శ పాఠశాల ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్య సరైన అవగాహన లేకపోవడంతో కొంత ఇబ్బందిగా మారుతుందన్నారు. అకాడమిక్ పూర్తయిన తర్వాత బదిలీలు చేపట్టాలని పేరెంట్స్ కమిటీ సభ్యులు కోరారు. మాజీప్రిన్సిపాల్ జయకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధి చెందిందని, వెంటనే ప్రిన్సిపాల్‌ను, స్టాఫ్‌ను తిరిగి పాఠశాలకే రప్పించాలని కోరారు. పోలీసులు ధర్నా వద్దకు చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు డీఈవోతో ఫోన్‌లో మాట్లాడారు. వినతిపత్రం రాసి ఇవ్వమని చెప్పడంతో విద్యార్థులు తరగతి గదులకు వెళ్లారు.

డిపాజిట్లు లేకుండా స్టాల్స్ కేటాయించాలి

బెల్లంపల్లి, సెప్టెంబరు 17: కూరగాయల మార్కెట్‌లో వ్యాపారుల వద్ద డిపాజిట్లు లేకుండా స్టాల్స్‌ను కేటాయించాలని ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్య దర్శి పసులేటి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కూరగాయల వ్యాపారులు డిపాజిట్లు చెల్లించలేని పరి స్థితుల్లో ఉన్నారని పేర్కొన్నారు. స్టాల్స్ కేటాయింపు సమయంలో డిపాజిట్లు, కిరాయిలు వ్యాపారుల వద్ద నుంచి సేకరించమని చెప్పి ప్రస్తుతం డిపాజిట్ల పేరుతో వ్యాపారస్తులను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి కూరగాయల వ్యాపారస్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

సరుకుల పంపిణీ

మందమర్రిరూరల్, సెప్టెంబరు 17: ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా మంగళవారం రవిసాగర్ ఆధ్వర్యంలో బీజేపీ మండల ఇన్‌చార్జి దేవరనేని సంజీవరావు కేక్ కట్ చేశారు. 40 మంది పారిశుధ్య కార్మికులకు సరుకులు అందజేశారు. అక్కల రమేష్, దీక్షితులు, రాజేందర్, రంజిత్ పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

మందమర్రి టౌన్, సెప్టెంబరు 17: పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. జెండాలను సీనియర్ నాయకులు దీక్షిత్, రొడ్డమోహన్‌లు ఆవిష్కరించారు. సర్దార్ వల్లాభాయ్ పటేల్ హోంమంత్రిగా ఉన్నప్పుడు సంస్థానాలను విలీనం చేసి తెలంగాణకు విముక్తి కల్పించారని తెలిపారు. సతీష్, శ్రీనివాస్, రాంటెంకి దుర్గరాజు, రమణచారి పాల్గొన్నారు. మార్కెట్ సెంటర్లో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రొడ్డ మోహన్, డీవీ దీక్షిత్, భూపతి, శివ, సతీష్, రంగు శ్రీనివాస్, దుర్గరాజు, రమణచారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దండేపల్లి: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. సురేందర్, శ్రీనివాస్, కిషన్, వెంకటేశ్వర్లు, మల్లేష్, రాకేష్, రవీందర్, మల్లేష్, సంతోష్, గురువయ్య, పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జన్మదినం పురస్కరించుకొని దండేపల్లిలో పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

భీమిని: బిట్టూరుపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అధ్యక్షుడు సత్యనారాయణ, రమేష్ గౌడ్, గట్టు నరేష్ గౌడ్, వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కన్నెపల్లి: మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడు రామాంజనేయ జెండా ఆవిష్కరించారు. శ్రీను, వెంకటేష్, సతీష్, రాజు, లక్ష్మణ్,ప్రశాంత్, రాజు, వెంకన్న పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వేముల అశోక్, సూపర్‌బజార్ చౌరస్తాలో ఆరుముల్ల పోషం, రాజీవ్ చౌక్ వద్ద కలధర్‌రెడ్డిలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కౌన్సిలర్ సంతోష్ నాయక్, జీడి ప్రభాకర్, ఊరగొండ తిరుపతి, దేవేందర్, పాల్గొన్నారు.

అమరులను స్మరించుకుందాం

శ్రీరాంపూర్, సెప్టెంబరు 17 : తెలంగాణ సాయుధ పోరాట అమరులను స్మరించుకుందామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ అన్నారు. సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో మాట్లాడారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రేగుంట చంద్రశేఖర్, భీమనాథం సుదర్శన్, కారుకూరి నగేష్, లింగం రవి, జిల్లా సమితి సభ్యులు రాజేశ్వర్ రావు, సమ్మయ్య, బాజీసైదా, కొమురయ్య, లక్ష్మణ్, అఫ్రోజ్‌ఖాన్, లింగమూర్తి, సింగాపూర్ పట్టణ కార్యదర్శి పూజారి రామన్న పాల్గొన్నారు.

చెన్నూరు: చెన్నూరు పట్టణంలోసీపీఐ రాష్ట్రసమితి నాయకుడు రేగుంట చంద్రశేఖర్ సీపీఐ జెండాను ఆవిష్కరించారు. నాయకులు సమ్మయ్య, పౌలు, మధునయ్య, శంకర్,చందు,నారాయణ, పాల్గొన్నారు.

కాసిపేట: తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి దాగం మల్లేష్ అన్నారు. సోమగూడెంలోని కొమురయ్య భవన్ వద్ద జెండా ఆవిష్కరించారు. పోశం, శంకర్, రాజలింగు, పోశం, లింగమూర్తి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి: దండేపల్లిలో సీపీఐ మండల కార్యదర్శి పెర్క రాజేష్ జెండాను ఎగుర వేశారు. నాయకులు మేదరి దేవవరం, దుర్గం దేవన్న, రమణారెడ్డి, బానుచందర్, న్యాతరి సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 17: పట్టణంలోని యూనియన్ బ్యాంకు ముందు నుంచి గుండి ఫ్లైఓవర్ వరకు ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సాయినగర్ కాలనీ వాసులు రోడ్డుపై ట్రాక్టర్ అడ్డుపెట్టి ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎస్సై రాజేశ్వర్ అక్కడికి చేరుకొని కాలనీవాసులను సముదాయించే ప్రయత్నం చేశారు. మున్సిపల్ కమిషనర్ భుజంగరావుకు ఫోన్ ద్వారా విషయం తెలుపగా తమ సిబ్బందిని అక్కడికి పంపించి రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టారు.

సినిమా వార్తల కోసం
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

క్రైం కార్నర్

యువకుడి ఆత్మహత్య


చెల్ల సత్యం (ఫైల్)

దండేపల్లి, సెప్టెంబరు 17: చింతపల్లి గ్రామానికి చెందిన చెల్ల సత్యం (47) జీవితంపై విరక్తితో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సత్యం వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అప్పడప్పుడు భార్యతో గొడవ, సత్యం తల్లి యేడాది క్రితం మృతి చెందింది. అప్పటి నుంచి వారు శ్రీరాంపూర్‌లో నివాసం ఉంటున్నారు. మంగళవారం చింతపల్లిలోని పొలానికి వెళ్లి వస్తానని భార్యకు చెప్పి వచ్చాడు. పొలం వద్దకు వెళ్లిన అనంతరం భార్య మమతకు ఫోన్ చేసి తాను చనిపోతానని చెప్పాడు. అలాంటి ఆలోచన వద్దని, ఇంటికి రావాలని కోరింది. అనంతరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి సమాచారం ఇచ్చింది. అతడు వెళ్లి చూసేసరికి మరణించి ఉండడంతో మమతకు సమాచారం అందించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై ఉదయ్‌కిరణ్ తెలిపారు.

వినాయక మండపం వద్ద కత్తితో దాడి

బెల్లంపల్లి, సెప్టెంబరు 17: పట్టణంలోని హనుమాన్ బస్తీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్దకు రాంనగర్‌కు చెందిన వేల్పుల శ్రావణ్ స్నేహితులతో కలిసి వచ్చాడు. దర్శనం చేసుకున్న తర్వాత గణేష్ అనే వ్యక్తి వారిని అడ్డుకున్నాడు. ఇతర బస్తీకి చెందిన మీరు మా బస్తీకి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. వీరిద్దరి మధ్య మాటామాటా పెరిగి వాగ్వాదం చోటు చేసుకుంది. కోపోద్రిక్తుడైన గణేష్ ఇంట్లో నుంచి కత్తి తీసుకువచ్చి శ్రావణ్‌పై దాడి చేశాడు. శ్రావణ్ చెంపకు గాయాలయ్యాయి. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో దేవయ్య తెలిపారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

హాజీపూర్, సెప్టెంబరు 17: టీకనపల్లి గ్రామానికి చెందిన తీర్దాల తిరుపతికి అతని బాబాయి శంకరయ్యకు భూ వివాదాలు ఉన్నాయి. సోమవారం రాత్రి శంకరయ్య అతని కూతురు సుఖవాసి దీప్తి, సింగతి మురళీకృష్ణ, రాజయ్య, అతని భార్య పద్మలు తిరుపతి ఇంట్లోకి చొరబడి అతని భార్య మమత, తల్లి అమ్మాయిలపై దాడి చేసి గాయపర్చారని బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు మంగళవారం తెలిపారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

నస్పూర్, సెప్టెంబరు 17: సచివాలయం ఎదుట మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మంగళ వారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన ప్రాంతంలో రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పా టు సరైంది కాదన్నారు. నడిపెల్లి విజిత్ కుమార్, అక్కూరి సుబ్బయ్య, మెరుగు పవన్‌కుమార్, రాజేంద్రపాణి, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బెల్లంపల్లి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసినట్లు నాయకులు బత్తుల సుదర్శన్, సత్యనారాయణలు తెలిపారు. వారు మాట్లాడుతూ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాల న్నారు. రేవెల్లి విజయ్, ఆలీ, సత్యనారాయణ, అరుణ్ పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: రాష్ట్రీయ రహదారి వద్ద బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె రవిందర్, డా రమేష్‌రాజా, రాజశేఖర్ మేడిపెల్లి సంపత్, సూరిబాబు, వెంకటేష్, తిరుపతిరెడ్డి, అబ్బాస్, పాల్గొన్నారు.

చెన్నూరు: సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిం చడం అవివేకమని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కొత్త బస్టాండ్ ప్రాంతంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. మాజీ ఎంపీపీ బాపు, మాజీ జెడ్పీటీసీ తిరుపతి, నాయకులు రాంలాల్‌గిల్డా, కౌన్సిలర్ మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

ఘనంగా విశ్వకర్మ జయంతి


విశ్వకర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 17: విశ్వకర్మ జయంతిని కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ కుమార్‌దీపక్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ మోతిలాల్, అధికారులు వినోద్‌కుమార్, సంఘం నాయకులు శ్రీనాథ్‌చారి, హరీష్‌చారి, నర్సింహాచారి, విజయ్‌కుమార్‌చారీ పాల్గొన్నారు.

దండేపల్లి: మండల కేంద్రంలో విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి, వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పంచ రంగుల జెండాను ఎగురవేశారు. సంఘం నాయకులు కట్ట వెంకటేష్, రమేష్‌లు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు దేవతా లోకాలను నిర్మించారని కొనియాడారు. శ్రీకాంత్‌చారి, లక్ష్మి నారాయణ. శ్రీధర్, వెంకటేష్ పాల్గొన్నారు.

భీమారం: మండల కేంద్రంలోని రావిచెట్టు హనుమాన్ ఆలయ ప్రాంగణంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మురళీ, రుద్రశర్మ, శ్యాంసుందర్, రాజు, మనోహర్ పాల్గొన్నారు.

జైపూర్: విశ్వకర్మ జయంతిని ఎస్టీపీపీ ఎదుట బీఎంఎస్ నాయకులు నిర్వహించారు. విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. నాయకులు సత్యనారాయణ, భాస్కర్, అంజిరెడ్డి, శ్రీధర్, సురేందర్ పాల్గొన్నారు.

నెన్నెల: విశ్వకర్మ జయంతిని మండల కేంద్రంలో నిర్వహించారు. విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఆవిష్కరించారు. విశ్వకర్మ మానవాళికి పంచవృత్తులను ప్రసాదించారన్నారు. దురిశెట్టి రవీంద్రచారి, భాస్కరచారి, చెన్నోజు శ్రీనివాస్, పూసల సత్తన్న, జగన్ పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: స్టేషన్ రోడ్డు కాలనీలోని విశ్వబ్రహ్మణ ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, నర్సింహాచారి, తిరుపతి, బ్రహ్మచారి పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: విశ్వకర్మ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని బీఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. గనులు, విభాగాలలో విశ్వకర్మ జయంతిని నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సెప్టెంబరు 17న జాతీయ కార్మిక దినంగా గుర్తించి సెలవు ప్రకటించాలన్నారు. కాశెట్టి నాగేశ్వర్ రావు, పెండ్లి మోహన్ రెడ్డి, రాగం రాజేందర్, భూంపల్లి రమేష్, పిట్ కార్యదర్శులు ఓదెలు, రామకృష్ణ, రాజు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

లక్సెట్టిపేటరూరల్: పట్టణంలో స్వర్ణకార సంఘం గణపతి మండపం వద్ద విశ్వకర్మ జయంతి నిర్వహించారు. విశ్వకర్మ సభ్యులు గణపతికి పూజ, విశ్వకర్మ యజ్ఞం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. రాజు, కిషన్,సాగర్,దీప్‌చంద్, సంతోష్ పాల్గొన్నారు.

జన్నారం: మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతిని విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నర్సయ్య, చంద్రయ్య, విజయ్, శ్రీనివాస్, మొగిలి, సత్యనారాయణ, పాల్గొన్నారు.

కన్నెపల్లి: మండల కేంద్రంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు నిర్వహించారు. అనంతరం పతాకాన్ని ఆవిష్కరించారు.


భీమారం, నెన్నెలలో విశ్వకర్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విశ్వబ్రాహ్మణులు

డిటోనేటర్లతో పేల్చి చెరువు మత్తడి ధ్వంసం


చెరువు మత్తడి ధ్వంసంతో వృథాగా పోతున్న నీరు

చెన్నూరు, సెప్టెంబరు 17: చెన్నూరు పట్టణంలోని శనగకుంట చెరువు మత్తడిని సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు డిటోనేటర్లు అమర్చి పేల్చడంతో మత్తడి ధ్వంసమైంది. మత్తడి ధ్వంసం కావడంతో చెరువులోని నీరంతా వృథాగా పోతోంది. దీంతో ఆయకట్టు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మంగళవారం ఉదయం గమనించిన స్థానికులు, ఆయకట్టు రైతులు విషయాన్ని ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఇరిగేషన్ డీఈ విష్ణుప్రసాద్ మత్తడిని పరిశీలించారు. సింగరేణిలో వాడే డిటోనేటర్లు, జిలెటిన్ స్టిక్స్‌లను ఉపయోగించి మత్తడిని ధ్వంసం చేసినట్లు ఆయన పేర్కొ న్నారు. జరిగిన సంఘటనపై కలెక్టర్, ఉన్నతాధికారులకు, ఎమ్మెల్యేకు వివ రించినట్లు తెలిపారు. చెరువు నీరు వృధాగా పోతుండడంతో ఇసుక బస్తాల తో అడ్డుకట్ట వేసినట్లు తెలిపారు. ఈ విషయమై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శనగకుంట చెరువు మత్తడిని ధ్వంసం చేసిన ఘటనలో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ రవీందర్ తెలిపారు.

పట్టణంలోని జాతీయ రహదారి 63ను ఆనుకుని ఉన్న శనగకుంట మత్త డి ధ్వంసం వెనుక బఫర్ జోన్‌లో భూములు ఉన్న రైతుల పాత్ర ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చెరువు మత్తడి ఎత్తును తగ్గించాలని ఎఫ్‌టీఎల్‌ను ఆనుకుని ఉన్న స్థానికులు గతంలో ఆందోళనలు చేశారు. ఈ ప్రాంతం నివాస ప్రాంతాలుగా అభివృద్ధి చెందుతుండటంతో తమ భూము లు చెరువు నీటితో నిండి ఉంటుందన్న ఉద్దేశ్యంతో కొందరు ఈ చర్యకు పాల్పడినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

-నిఘా వైఫల్యమే...

20 జిలెటిన్ స్టిక్స్ అమర్చి మత్తడి పేల్చడానికి దాదాపు 2 3 గంటలకు పైగా సమయం పడుతుంది. చెన్నూరు పట్టణంలో సీసీ కెమెరాలు ఉన్నా పోలీసులు ముందే తెలుసుకోకపోవడం నిఘా వైఫల్యమేననే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సింగరేణి బ్లాస్టింగ్ మెటీరియల్ అంత సులువుగా బయటకు వస్తుంటే సింగరేణి అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పండ్లు పంపిణీ

కాసిపేట, సెప్టెంబరు 17 : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మంగళవారం బీజేపీ నాయకులు నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్‌లు అందించారు. నాయకులు బాలరాజు, ప్రసన్న, శంకర్, అనిత పాల్గొన్నారు.

వేమనపల్లి: ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని పీహెచ్‌సీలో రోగులకు బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మదుకర్ పండ్లు,బ్రెడ్‌లు అందజేశారు. వెంకటేష్, శ్రీకాంత్, లస్మయ్య, పాల్గొన్నారు.

ఈత చెట్టుపై నుంచి పడి గీత కార్మికునికి గాయాలు

కాసిపేట, సెప్టెంబరు 17: మల్కేపల్లికి చెందిన గీత కార్మికుడు తాటిపాముల రామగౌడ్ మంగళవారం ఈత చెట్టుపై నుంచి పడడంతో గాయలపాలయ్యాడు. నడుముకు ఉన్న మోకు జారీ చెట్టుపై నుంచి కింద పడ్డాడు. 108 అంబులెన్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నలుగురిపై కేసు నమోదు

బెల్లంపల్లి, సెప్టెంబరు 17: పట్టణంలోని సుభాష్‌నగర్‌లో సోమవారం రాత్రి వినాయక నిమజ్జన శోభాయాత్రలో డీజే పెట్టి డ్యాన్సులు చేస్తున్న క్రమంలో టూటౌన్ ఎస్ఐ మహేందర్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి వెళ్లి డీజే బంద్ చేయాలని కోరారు. దీంతో ఆవేశంతో గొల్ల సంపత్, అక్షిత్, చెన్నూరి రవి, బొజ్జవెంకటేష్ విధులకు ఆటంకం కలిగించినందుకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

చెన్నూరు, సెప్టెంబరు 17: కోటపల్లి మండలంలోని కొల్లూరు గ్రామంలో మంగళవారం పేకాట స్థావరంపై దాడి చేసి పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు. పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు వెళ్లి దాడి చేసి పేకాట ఆడుతున్న ఆగురినికి అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.9210 నగదు, 5 ఫోన్‌లు, 3 బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మొక్కలు నాటిన అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 17: ఆసిఫాబాద్ మండలం బాబాపూర్, తుంపల్లి గ్రామపంచాయతీల్లో మంగళవారం అధికారులు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా అధికారులు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఏపీవో పాల్గొన్నారు.

బెజ్జూరు: ఎంపీడీవో కార్యాల ఆవరణలో స్వచ్ఛతాహి సేవా కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో గౌరి శంక ర్, నాయకులు శ్రీవర్ధన్, జావీద్, అకీమ్, ఏపీవో రజినీకాంత్, శ్రీనివాస్, వినోద్, కార్యదర్శి తుకారాం, వైకుంఠం, వరప్రసాద్, రవి,వసంత్, అజీజ్ పాల్గొన్నారు.

వీరుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య ఫలాలు

- అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం
- ఆరు గ్యారంటీల అమలుకు చర్యలు
- శాసన మండలి డిప్యూటీ చైర్మన్ ప్రకాష్


మాట్లాడుతున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

ఆసిఫాబాద్, సెప్టెంబరు 17: ఎంతో మంది వీరుల త్యాగాల ఫలితంగానే నేడు స్వాతంత్ర్య ఫలాలను పొందుతున్నామని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పోలీసులచే గౌరవ వందనం స్వీకరించి జాతీయ జండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుం టుందన్నారు. అన్ని వర్గాల ఆభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. నిరు పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలని లక్ష్యంతో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించామని చెప్పారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని అమలు చేస్తుందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 54.62 లక్షల మంది మహిళలు ఉచిత రవాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల ఉచిత వైద్య చికిత్సలను అందజేస్తున్నామని చెప్పారు. రూ. 500కే వంటగ్యాస్ పథకం ద్వారా జిల్లాలో 75వేల మందికి లబ్ధి చేకూరిందన్నారు. పేదల సొంతింటి కలను నేరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి 3,500 గృహలు నిర్మించనున్నామని చెప్పారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు. రుణమాఫీ పథకం కింద జిల్లాలో 48,356 మంది రైతులకు రూ. 276 కోట్లను మాఫీ జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డీఎఫ్‌వో నీరజ్‌కుమార్, ఎమ్మెల్సీ దండె విఠల్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, డీఎస్పీ కరుణాకర్ అయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్: ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, జాతీయ జెండాలను అవిష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో వెంకటేష్ దోత్రే, జిల్లా గ్రంథాలయంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావు, సహకార సంఘ కార్యాలయంలో సింగిల్‌విండో ఛైర్మన్ అలీబీన్ అహ్మద్‌లతో పాటు అయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆ శాఖల అధికారులు జెండాలను అవిష్కరించారు.

సిర్పూర్(యు): ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం సిర్పూర్ (యూ)లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉదయ్‌బాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ జాతీయ జెండాలను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అయా సంఘాల నాయకులు భగవంత్‌రావు, ధర్మరావు, ప్రకాష్, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి: ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాల యంలో తహసీల్దార్ రియాజ్‌అలీ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రభుదయ, సబ్ ట్రెజరీ కార్యాల యంలో ఇన్‌చార్జి ఎస్టీవో హబీబ్ తదితరులు జెండాలు ఎగురవేశారు.

బెజ్జూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భూమేశ్వర్, పోలీసు స్టేషన్‌లో ఎస్సై విక్రం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గౌరిశంకర్‌తో పాటు గ్రామ పంచాయతీ కార్యాయాలు, తదితర కార్యాలయాల్లో జెండాలు ఎగురవేశారు.


చింతలమానేపల్లి: ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మష్కూల్ అలీ, పోలీసు స్టేషన్‌లో ఎస్సై నరేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రసాద్‌తో పాటు గ్రామ పంచాయతీల్లో, పాఠశాలల్లో తదితర కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.


పెంచికలపేట: మండలంలో ప్రజాపాలన దినోత్సవం మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. అటవీ శాఖకార్యాలయంలో ఎఫ్ఆర్వో అనీల్‌కుమార్, పోలీసు స్టేషన్‌లో ఎస్సై కొమురయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆల్బర్ట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఆశ్రిన్‌తో పాటు గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, తదితర కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు.

సిర్పూర్(టి): ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ, వ్యవసా యశాఖ కార్యాలయంలో ఏవో మధులత, పోలీసు స్టేషన్‌లో ఎస్సై కమలాకర్, అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్వో ఎక్బాల్‌హుస్సేన్ పాటు గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండా ఆవిష్కరించారు.

కెరమెరి: మండలంలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అంజద్‌పాషా, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు, పోలీసు స్టేషన్‌లో ఎస్సై విజయ్, అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్వో మజారోద్దీన్, తదితర కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాలను ఎగుర వేశారు.

దహెగాం: మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కవిత, పోలీ సుస్టేషన్‌లో ఏఎస్సై రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్ జెండా ఆవిష్కరించారు. పంచాయతీ కార్యలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు.


వాంకిడిలో జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ రియాజ్‌అలీ


బెజ్జూరులో జెండను ఎగుర వేస్తున్న తహసీల్దార్ భూమేశ్వర్

పేదలకు ప్రయోజనం కల్పించడమే లక్ష్యం

- అదనపు కలెక్టర్ దీపక్‌తివారి

ఆసిఫాబాద్, సెప్టెంబరు 17: ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పేదలకు ప్రయోజనం కల్పించడమే లక్ష్యమని అదనపు కలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా హౌసింగ్ నోడల్ పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం రెండో విడత పథకాన్ని నరేంద్ర మోదీ ఇతర ప్రముఖులతో కలిసి ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ నుంచి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారని చెప్పారు. పట్టణ ప్రాంతాలలో నివాసం ఉంటున్న పేదలు, ఆర్థికంగా వెనకబడిన వర్గాలు, మధ్య తరగతి కుటుంబాల కోసం కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తంలో ఒక కోటి గృహాలను అందించేందుకు కేంద్ర ప్రభు త్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకం ద్వారా జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్థికంగా వెనకబడిన పేదలు, మధ్య తరగతి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పథకం విధి విధానాల ప్రకారం నిబంధనల మేరకు అర్హులైన వారికి చేయూత నందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫోక్సో కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష

ఆసిఫాబాద్‌రూరల్/చింతలమానేపల్లి, సెప్టెంబరు 17: ఫోక్సో కేసులో నిందితునికి ఐదు సంవత్సరాల జైలుశిక్ష, రూ. 12వేల జరిమానా విధిస్తూ మంగళవారం జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎంవీ రమేశ్ తీర్పు చెప్పారు. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దిందా గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన దుర్వ భాస్కర్ అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాలిక భయపడి తల్లిదండ్రులకు విషయాన్ని తెలియజేసింది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నవంబరు 3, 2020న భాస్కర్‌పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 12 వేల జరిమానా విధించారు.

ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

వాంకిడి, సెప్టెంబరు 17: మండలంలోని బంబార, చౌపన్‌గూడ కేజీబీవీ, ఎస్సీ బీసీ వసతి గృహాల్లో మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో రవిదాస్, ఏఎన్ఎం లక్ష్మి, రుక్మిణి, సునంద, శారద తదిరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

ఆసిఫాబాద్, సెప్టెంబరు 17: ఆసిఫాబాద్ పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయం ఆవరణలో సెప్టెంబరు 17న తెలంగాణ విమోచనాన్ని పురస్కరించుకుని ఆ పార్టీ సీనియర్ నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావు జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో మల్లికార్జున్ యాదవ్, కిరణ్, సొల్లు లక్ష్మి, విశాల్, మురళీ, జయరాజ్, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 17: ఆసిఫాబాద్ పట్టణంలోని మంగళవారం బీజేపీ నాయ కులు ప్రధాని నరేంద్ర మోడి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్లికార్జున్‌యాదవ్, కిరణ్, సొల్లు లక్ష్మి, విశాల్, మురళి, జయరాజ్, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

ఆసిఫాబాద్, సెప్టెంబరు 17: పట్టణంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయ ఆవరణలో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహా ఏర్పాటుకు కేటాయించిన స్థలంలో రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టి తెలంగాణ తల్లిని అవమానపరిచారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పోచయ్య, అలీబీన్ అహ్మద్, వెంకన్న, అహ్మద్, రవీందర్, జాలీంషా, షైమద్, భీంరావు, సాయి పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌లోని మోడల్ స్కూల్

బోధన అస్తవ్యస్తం

- ఇటీవల మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల బదిలీలు
- 17 మంది ఇతర జిల్లాలకు కేటాయింపు
- వారి స్థానాల్లో ఇద్దరు మాత్రమే రాక
- ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల వినతి

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 17: రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను ప్రభుత్వం బదిలీ చేయడంతో బోధన అస్తవ్యస్తంగా మారింది. బదిలీ అయిన ఉపాధ్యాయులు వెంటనే కొత్త స్థానాలలో రిపోర్టు చేయాలని ఉత్తర్వులను జారీ చేసింది. చాలా కాలం తర్వాత ఉపాధ్యాయులకు బదిలీలు కావడంతో ఉపాధ్యాయులంతా తమకు కేటాయించిన పాఠశాలల్లో రిపోర్టు చేశారు. దీంతో ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ (యు) ఆదర్శ పాఠశాలల నుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. ఆసిఫాబాద్ పాఠశాల నుంచి ఏకంగా 17 మంది బదిలీ కాగా కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే పొరుగు జిల్లాల నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. కాగా సిర్పూర్(యు) పాఠశాలలో ఒకే ఒక రెగ్యూలర్ ఉపాధ్యాయుడు ఉండగా అయన కూడా బదిలీపై వెళ్లారు. దీంతో ఆదర్శ పాఠశాలల్లో ఒకేసారి మూకుమ్మడిగా ఉపాధ్యాయులు బదిలీ కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులలో ఆందోళన నెలకొంది.

ప్రిన్సిపాల్‌తో పాటు..

ఇటీవల జరిగిన ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలతో జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ (యూ) పాఠశాలల్లో ఉన్న ప్రిన్సిపాల్‌తో పాటు 17 మంది రెగ్యూలర్ ఉపాధ్యాయులంతా బదిలీపై వెళ్లారు. వీరి స్థానంలో పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు రావాల్సి ఉండగా బదిలీల కౌన్సిలింగ్‌లో ఆసిఫాబాద్ జిల్లాకు వచ్చేందుకు ఆప్షన్ ఎంచుకో లేదు. కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే అప్షన్ ఇవ్వడంతో వారు బదిలీపై ఇక్కడికి వచ్చారు. దీంతో పాఠశాలల్లో దాదాపు అన్ని పోస్టులు ఖాళీ అయ్యాయి. పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి ఇంటర్ మీడియట్ వరకు తరగతులు కొనసాగుతున్నాయి.

ఆసిఫాబాద్ పాఠశాలలో 807 మంది, సిర్పూర్ (యు)లో 517 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. బదిలీలతో పాఠశాల/ కళాశాల రెగ్యూలర్ టీచర్లుగా పనిచేసే 17మంది వెళ్లి పోవడంతో తాజా బదిలీలతో ఈ స్కూల్‌లో ఇద్దరు టీచర్లు మాత్రమే ఉన్నారు. ఇందులో ఒకరు టీజీటీ కాగా మరొకరు పీజీటీ టీచర్ ఉన్నారు. వీరితో పాటు అరుగురు అవర్లీ బేసడ్ టీచర్లు(హెచ్‌బీటీ), ఇద్దరు ఒకేషనల్ సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయులున్నారు. పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు సెక్షన్ల వారీగా విద్యార్థులకు విద్య బోధన చేయడం సవాలుగా మారింది. అలాగే సిర్పూర్ (యూ) ఆదర్శ పాఠశాలలో 517 మంది విద్యార్థులు విద్యనభ్య సిస్తుండగా ఇక్కడ ఒక రెగ్యూలర్ ఉపాధ్యాయుడు ప్రిన్సిపాల్‌గా కొనసాగుతుండగా 17 మంది అవర్లీ బేసడ్ టీచర్లు పని చేస్తున్నారు. బదిలీల్లో ఒకే ఒక్కడుగా ఉన్న రెగ్యూలర్ ఉపాధ్యాయుడు మంచిర్యాల జిల్లా కాసిపేటకు బదిలీ కాగా ఆ పాఠశాలలో మొత్తం కాంట్రాక్టు ఉపాధ్యాయులే మిగిలారు.

అయోమయంలో విద్యార్థులు

ఆదర్శ పాఠశాలల నుంచి ఎకకాలంలో భారీ సంఖ్యలో ఉపాధ్యాయులు బదిలీ కావడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు అయోమయానికి గురవుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడి చిన తర్వాత ఉపాధ్యాయులను బదిలీ చేయడం పై ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారు. ఉపాధ్యాయుల బదిలీలతో తమ పిల్లల విద్య భోదన కుంటుపడుతుందని తల్లిదండ్రులు అవేదన వ్యక్తం చేస్తుండగా విద్యార్థులు మాత్రం ఉపాధ్యాయుల బదిలీలను నిలిపి వేయాలని లేని పక్షంలో ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యే వరకు ఇక్కడే కొనసాగేలా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వాపోతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం..

దుర్గం మహేశ్వర్, ప్రిన్సిపాల్



ఉపాధ్యాయుల బదిలీలతో ఖాళీ అయిన పోస్టులపై ఉన్నతాధికారులకు నివేదించాం. వారి తదుపరి ఆదేశాల మేరకు పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం పాఠశాలలో తనతో పాటు మరొకరు రెగ్యూలర్ ఉపాధ్యాయులుండగా అరుగురు హెచ్‌బీటీలు, ఇద్దరు ఒకేషనల్ ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బోధనపై దృష్టి సారిస్తాం.



విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

విశ్వకర్మ ఆదర్శప్రాయుడు

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే



విశ్వకర్మ చిత్రపటానికి పూల మాల వేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, సెప్టెంబరు 17: వాస్తు శిల్పులకు విశ్వకర్మ ఆదర్శప్రాయుడని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వెనకబడి తరగతుల సంక్షేమశాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకలకు హాజరయ్యారు.విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్కి టెక్చర్ అభివృద్ధి చెందని సమయంలో గొప్ప నైపుణ్యంతో ఎన్నో రాజభవనాలు నిర్మించారని కొనియాడారు. విశ్వకర్మ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్‌సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సజీవన్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు భాస్కర్‌చారి, సురేష్‌చారి, శ్రీరాములు, వరప్రసాద్, మొండి, వేణుగోపాల్, రాధాకృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు విశ్వకర్మ విగ్రహం వద్ద పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం శోభాయాత్ర నిర్వహించి పెద్దవాగులో నిమజ్జనం చేశారు.

బెజ్జూరు: బెజ్జూరు మండల కేంద్రంలో రంగనాయక ఆలయ ప్రాంగణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మంగళవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రతిష్ఠించిన విశ్వకర్మ విగ్రహానికి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు హోమం, అనంతరం విశ్వకర్మ ఉత్సవ విగ్రహంతో మండల కేంద్రంలో ప్రధాన వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

పెంచికలపేట: మండల కేంద్రంలోని కోదండరామాలయం ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు.

వినాయక నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

ఆసిఫాబాద్, సెప్టెంబరు 17: జిల్లా కేంద్రంలోని పెద్దవాగు వద్ద బుధవారం నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి కలెక్టర్ వెంకటేష్ పరిశీలించారు. వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ భుజంగరావు తదితరులు ఉన్నారు.



పెద్దవాగులో గణేశుడిని నిమజ్జనం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

గంగమ్మ ఒడికి గణనాథులు

- కాగజ్‌నగర్‌లో ఘనంగా నిమజ్జనోత్సవం
- కన్నుల పండువగా శోభాయాత్రలు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 17: భక్తుల ఆనందోత్సాహాల మధ్య మంగళవారం గణనాథుల నిమజ్జనోత్సవం కాగజ్‌నగర్‌లో ఘనంగా సాగింది వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచే మండపాల వద్ద ఉద్వాసన పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆయా ఉత్సవ కమిటీల సారథ్యంలో వాహనాలను విద్యుద్దీపాలతో, రంగురంగుల పూలతో అలంకరించి విఘ్నేశ్వరులను నిలిపారు. లక్కీ డ్రాలు, లడ్డూ వేలాలు నిర్వహించగా భక్తులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు, పలు వస్తువులు, లడ్డూలు చేజిక్కించుకున్నారు. పలు ప్రాంతాల్లో, వీధుల్లో స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు, యూత్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేశారు. నిమజ్జన యాత్ర జోరుగా హోరుగా కొనసాగింది. రాత్రి వరకు నిమజ్జనం కొనసాగగా చెరువుల్లో, నదుల్లో వినాయక మూర్తులను నిమజ్జనం చేశారు. పట్టణంలో 30 వార్డుల్లో నెలకొల్పిన 150 విగ్రహాలకు నిమజ్జన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా మాట్లాడుతూ నిమజ్జన వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఎన్టీఆర్ చౌరస్తా సమీపంలో ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ గణనాథుడికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనప్ప, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కూడా గణనాథుడికి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలోన అదనపు బలగాలను రంగంలోకి దింపి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నీ వార్డుల్లో పర్యటించారు. అనంతరం స్థానిక కన్యాక పరమేశ్వరి ఆలయంలో గణనాథుడికి పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎస్పీని సన్మానించారు. కార్యక్రమంలో డీఎస్పీలు రామనుజం, కరుణాకర్‌తో పాటు ఎస్సైలు పాల్గొన్నారు. సర్‌సిల్క్ కట్టమైసమ్మ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డును వేలంలో రవళి అనే మహిళ 14వేల రూపాయలకు దక్కించుకున్నారు.

ఆసిఫాబాద్: బజారువాడి కాలనీ హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన సమర్థసాయి గణేష్ మండలి వద్ద గణనాథుడికి మహిళలు మంగళవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. వినాయకునికి పలు రకాల నైవేద్యాలను సమర్పించి దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సిర్పూర్(టి): మండలంలోని పేట్‌మహిళ కాలనీ హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద ఆర్యవైశ్య సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగమ్మ చెరువులో గణనాథులను నిమజ్జనం చేశారు.

కెరమెరి: మండలంలోని గోయగాం, రింగన్‌ఘాట్, రాంనగర్, కోటారి, సావర్‌ఖేడ గ్రామాల్లో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. పలు మండపాల వద్ద అన్నదానం చేశారు.

చింతలమానేపల్లి: మండల కేంద్రంతో పాటు కర్జవెల్లి, గంగాపూర్ గ్రామాల్లో మంగళవారం గణనాథుల నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కొలువైన గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దహెగాం: మండల కేంద్రంతో పాటు కర్జీ తదితర గ్రామాల్లో గణేష్ నిమజ్జనోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లడ్డు, కలశం వేలం పాట నిర్వహించారు.



నృత్యం చేస్తున్న చిన్నారులు



పూజలు చేస్తున్న సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు



నృత్యం చేస్తున్న మహిళలు



మొక్కులు చెల్లించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కోనప్ప



గుర్తింపు సంఘం వైఫల్యాలను ఎండగట్టండి



మాట్లాడుతున్న ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్

మందమర్రి టౌన్, సెప్టెంబరు 17: సింగరేణిలో కార్మిక గుర్తింపు సంఘం ఏఐటీయూసీ వైఫల్యాలను ఐఎన్టీయూసీ నాయకులు, కార్యర్తలు ఎండగట్టాలని సెక్రెటరీ జనరల్, కనీస వేతనాల మండలి సలహా చైర్మన్ జనక్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం గోదావరిఖనిలో మందమర్రి ఐఎన్టీయూసీ నాయకులు జనక్ ప్రసాద్‌ను కలిశారు. సెంట్రల్ కమిటీ సమావేశానికి సంబంధించి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ ఇక నుండి చీమ చిటుక్కుమన్నా గనుల డిపార్టుమెంట్ల వద్దకు వెళ్లి పని చేసే వారికే పదవులు ఉంటాయని అన్నారు. గత ఎన్నికల్లో కొద్దిపాటి తేడాతో గుర్తింపు సంఘం హోదా కోల్పోయామని, దీనిని దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు. సింగరేణికి ప్రభుత్వం చేయూతనిస్తుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. తాను కూడా భవిష్యత్‌లో సింగరేణి ఉపాధి అవకాశాలకు సంబంధించి ప్రణాళికలను తయారు చేసి ప్రభుత్వానికి నివేధిక ఇవ్వనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో సింగరేణి భూగర్భ గనులు మూత పడనున్న దృష్ట్యా నూతన గనుల ఏర్పాటు, ప్రత్యామ్నాయ పరిశ్రమలను ప్రవేశపెట్టి సింగరేణి బిడ్డలకు ఉపాది కల్పించాలనేదే ప్రధాన ధ్యేయమని తెలిపారు. గుర్తింపు సంఘం కాల పరిమితి రెండు సంవత్సరాలు అయినందున ఈ ఏడాది ప్రతి ఒక్కరూ కష్టపడా లన్నారు. నాయకుల పని తీరుపై ఆరా తీస్తానని, మెజా రిటీ కార్యకర్తలు ఎవరు అభిప్రాయాలు తీసుకుని ఎంపిక ఉంటుందని తెలిపారు. సమావేశంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్య క్షుడు భూమయ్య, శంకర్‌రావు, ఫుల్లూరి లక్ష్మణ్, వెంకటస్వామి, పాల్గొన్నారు.

'రాజకీయ జోక్యం సింగరేణికి ప్రమాదం'

శ్రీరాంపూర్, సెప్టెంబరు 17: రాజకీయ జోక్యంతో సింగరేణి సంస్థ ప్రమాదంలో పడుతుందని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ అభివృద్ధి, విస్తరణ కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేయాలని సింగరేణి అధికారులను ఆదేశించడం సరికాదని తెలిపారు.

యువ కార్మికులు శ్రమ శక్తి చాటాలి

- సంస్థ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలి
- సింగరేణి సీఎండీ బలరాం

మంచిర్యాల, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): యువ కార్మికులు శ్రమ శక్తిని చాటితే సింగరేణికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం అన్నారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవంలో సీఎండీ జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం మాట్లాడారు. మాట్లాడారు. సింగరేణిలో ప్రస్తుతం 50 శాతం కన్నా ఎక్కువ మంది యువత విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ఈ యువ శక్తి సంఘటితంగా తమ శ్రమ శక్తిని చాటడం ద్వారా సింగరేణి ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడాలని పిలుపునిచ్చారు. రానున్న ఐదేళ్లలో కంపెనీ 60 వేల టర్నోవర్‌ను సాధించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణి వ్యాపార విస్తరణ దిశగా వేగంగా ముందుకు వెళ్తుందన్నారు. ముఖ్యంగా రానున్న రోజుల్లో రాజస్థాన్‌లో సోలార్ పవర్ ప్లాంట్, సింగరేణిలో మూసివేసిన ఉపరితల గనుల్లో పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్లు, జైపూర్‌లోని సింగరేణి థర్మల్ ప్లాంటులో మరో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్, ఒడి శాలోని నైనీ బొగ్గు బ్లాకు సమీపంలో 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ నిర్మాణం, రాష్ట్రంలో 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్, తదితర అనేక వినూత్న ప్రాజెక్టులతో సింగరేణి ఉజ్వల భవితకు పునాదులు వేస్తున్నట్లు తెలిపారు. సంస్థ అభివృద్ధికి, ఈ ప్రాంత యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ కల్పనలో కార్మికులు, అధి కారులు, కార్మిక సంఘాల నాయకుల తోడ్పాటు అత్యవసరమని అభిప్రాయ పడ్డారు. సమష్టిగా లక్ష్య సాధనకు కృషి చేస్తే దేశంలోనే అగ్రగామి సం స్థగా సింగరేణిని ఉన్నత స్థాయిలో నిలపడం సాధ్యమవుతుందన్నారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఉద్యోగులంతా పనిచేయాలని, ఉత్పాదకతను పెంచడం ద్వారా తక్కువ ధరకు బొగ్గు సరఫరా చేయగలు గుతామని, తద్వారా విద్యుత్ వినియోగదారులపై భారాన్ని తగ్గించ గలుగుతామన్నారు. పోటీ మార్కెట్‌లో నిలదొక్కు కోవాలంటే నాణ్యత, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఎండీ బలరాం

లక్ష్యం మేరకు బొగ్గు ఉత్పత్తి చేయాలి

- డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు వెంకటేశ్వర్‌రెడ్డి

మందమర్రి టౌన్, సెప్టెంబరు 17: ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాల సాధనతో పాటు అదనపు బొగ్గు ఉత్పత్తిని సాధించాలని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కేకే ఓసీని సందర్శించారు. ఉత్పత్తి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. వర్షంతో ఉత్పత్తికి ఇబ్బందులు కలిగినందున వర్షాలు తగ్గుముఖం పట్టినందున ఉత్పత్తిని పెంచాలన్నారు. బొగ్గు రవాణాను పెంచాలని పేర్కొన్నారు. అదికారులు, ఉద్యోగులు సమిష్టి కృషితో పని చేస్తే లక్ష్య సాధన సులువు అవుతుందని పేర్కొన్నారు. అధికారులు, ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఆఫీస్‌లో జీఎం దేవేందర్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ మల్లయ్య, గని మేనేజర్ రామనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న జీఎం, ఇతర అధికారులు

కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలి

శ్రీరాంపూర్, సెప్టెంబరు 17: సింగరేణి పర్మనెంట్ కార్మికుల మాదిరిగా కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు డి బ్రహ్మానందం కోరారు. శ్రీరాంపూర్ క్రిష్ణకాలనీలోని సివిక్ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో అత్యధికంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతోనే సంస్థకు కోట్లల్లో లాభాలు వస్తున్నాయని, కానీ వాటాను మాత్రం వారికి కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అన్ని పార్టీల నాయకులు కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని, ఇతర వసతులు కల్పిస్తామని హామీలు ఇచ్చి వాటిని తప్పారన్నారు. 2024లో ఇచ్చే లాభాల్లోనైనా కాంట్రాక్టు కార్మికులకు వాటాను ఇవ్వాలనే డిమాండ్‌తో సింగరేణివ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఈశ్వర్, రాజన్న, తిరుపతి, కృష్ణ, హంస, గౌరమ్మ, మేరీ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

వేతనాల నుంచి రికవరీ చేయొద్దు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 17: వరద బాధితుల సహాయం కోసం కార్మికుల వేతనాల నుంచి డబ్బులు రికవరీ చేయవద్దని హెచ్ఎంఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు ఆర్కే 7 గని మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ విరాళాలు ఇవ్వాలనుకుంటే గనులు, విభాగాల వద్ద బాక్సులు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైతే సీఎస్ఆర్ నిధుల నుండి డబ్బు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి సదిరం రాజేంద్రప్రసాద్, నాయకులు చెవుల శ్రీనివాస్, అరెల్లి రమేశ్, మీసాల మహేందర్, మల్లేష్, రాజ్ కుమార్, శివశంకర్, కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలి

శ్రీరాంపూర్, సెప్టెంబరు 17: సింగరేణి పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని శ్రీరాంపూర్ ఇన్‌చార్జి జీఎం టి శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛభారత్ 4.0ను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 31 వరకు నిర్వహిచనున్నామని తెలిపారు. శ్రీరాంపూం ఏరియాలో ఉన్న అన్ని విభాగాలు, గనుల కార్యాలయాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్క్రాప్‌ను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని, గాంధీజీ కలలు కన్న పరిశుభ్ర భారతావనిని మనందరము కలిసి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఓ టు జీఎం ఎన్. సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ ఎస్‌కే బాజీసైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు కె వెంకటేశ్వర్‌రెడ్డి, ఏజీఎం(ఫైనాన్స్) మురళీధర్, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: ఏరియాలోని గనులు, డిపార్టుమెంట్ల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జీఎం దేవేందర్ తెలిపారు. జీఎం కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు. అక్టోబరు 2 నుంచి 31 వరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనుల, డిపార్టు మెంట్లపై స్పెషల్ క్యాపెయిన్ 4.0 కార్యక్రమం నిర్వహించనున్నామని చెప్పారు. ఉద్యోగులు 4.0 కార్యక్రమ ప్రతిజ్ఞ చేశారు.

రెబ్బెన: వ్యర్థాల నుంచి ప్రయోజనకర పరికరాలు సృష్టించాలని సింగరేణి జీఎం ఎం.శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛత కార్యక్రమంలో మంగళవారం ఆయన మాట్లాడారు. అనంతరం ఉద్యోగులు స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు.